# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 471 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,మంగళవారం.23.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి



## మేడారంలో మంత్రి సీతక్క పర్యటన!



**ములుగు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్22**

సీఎం రేవంత్ రెడ్డి మంగళ వారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో పర్యటించనున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరిష్ లతో కలిసి సందర్శించారు. మంగళ వారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సమ్మక్క సారలమ్మ దేవాల యాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యా య, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్, జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఓ వెంక టేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఓ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికా రులు, తదితరులు పాల్గొన్నారు

## అమరావతి ఆక్వా రైతులను ఆదుకునేందుకు అన్ని మార్గాలను అన్వేషిస్తున్నాం.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22**

రైతుల నికర ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నాం.. రైతులు యూరియాను మోతాదుకు మించి వినియోగిస్తున్నారు. ఎరువుల వినియోగం తగ్గిస్తే పీఎం ప్రణామ్ కింద నిధులు ఇస్తామని కేంద్రం చెప్పింది.పీఎం ప్రణామ్ కింద కేంద్రం ఇచ్చిన నిధులను రైతులకు చెల్లిస్తాం.. చరిత్రలో తొలిసారి హెక్టారు ఉల్లికి రూ.50 వేలు ఇస్తున్నాం. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావాలంటే సేంద్రీయ వ్యవసాయం చేయాలి. రైతులు బాగుంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుంది.. వ్యవసాయం లాభసాటిగా మారేంత వరకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : సీఎం చంద్రబాబు

## మెగా డి ఎస్ సి విజేతలకు నియామక ఉత్తర్వులు అందించే కార్యక్రమం హాజరుకావాలని పవన్ అన్న ను ఆహ్వానించిన నారా లోకేష్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నను ఆయన ఛాంబర్ లో ఈరోజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నాను. ఈ నెల 25న మెగా డీఎస్సీ విజేతలకు నియామక ఉత్తర్వులు అందించే కార్యక్రమానికి హాజరు కావాలని పవన్ అన్నను ఆహ్వానించాను. గత అయిదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు ప్రత్యర్థులు దాదాపు 87 కేసులు వేశారు. కూటమి ప్రభుత్వంలో తొలి ఏడాది లోనే ఇచ్చిన మాట నిలుపుకుంది. దీనివల్ల ఏళ్ళ తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ టీచర్ల కలలు సాకారం అయ్యాయని చెప్పాను.

## సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి శుభవార్త అందించారు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22**



దసరా పండుగ సందర్భంగా సింగరేణి కార్మికులకు వరుసగా రెండో ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. గడిచిన ఏడాది కాలంలో సింగరేణి సంస్థ ఉత్పత్తి, గడించిన లాభాలు, సాధించిన విజయాల ఆధారంగా కార్మికులకు 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు.

సింగరేణి కార్మికులకు బోనస్ అందించాలన్న అంశంపై ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.తో పాటు ఇతర మంత్రులు, సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ, సింగరేణి లాభాల్లో 34 శాతం మేరకు 819 కోట్ల రూపాయలను బోనస్‌ను ప్రకటించారు. తాజాగా ప్రకటించిన బోనస్ వల్ల ప్రతి కార్మికుడికి 1,95,610 రూపాయల చొప్పున ప్రయోజనం చేకూరనుంది. గతేడాది తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రూ. 5 వేల చొప్పున బోనస్ అందజేయగా, ఈసారి రూ. 5,500 చొప్పున బోనస్ చెల్లించాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పన్నులు పోగా సింగరేణి 6,394 కోట్ల మేరకు లాభాలను గడించగా, అందులో సింగరేణి సంస్థ విస్తరణకు 4,034 కోట్లు కేటాయించారు. మిగిలిన 2360 కోట్లను వివిధ రూపాల్లో కార్మికుల సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించడంతో పాటు, అందులో 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు. మొత్తంగా దాదాపు 71 వేల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది.

దసరా పండుగను పురస్కరించుకుని ఈ బోనస్ ప్రకటించగా దీపావళి పండుగ సందర్భంలో బోనస్‌కు సంబంధించి మరో ప్రకటన చేస్తామని తెలియజేశారు. సింగరేణి అభివృద్ధిలో సహకరించిన కార్మిక సంఘాలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికుల త్యాగం, శ్రమ, చరిత్ర ఎప్పటికీ మరువలేమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న దశలో బొగ్గు ఉత్పత్తిని స్తంభింపజేసి ఆనాటి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికులు ప్రత్యేకమైన పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణలో వారి భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పుడూ గుర్తిస్తూనే ఉంటుందని చెప్పారు.

బొగ్గు గనుల ద్వారా సింగరేణి మొత్తం జాతికే వెలుగులు అందిస్తోందని, దేశంలో పరిశ్రమలు లాభసాటిలో నడుస్తున్నాయంటే కార్మికుల శ్రమ ఎంతో ఉందన్నారు. అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు లాభాల్లో వాటాలను పంచాలని నిర్ణయించామని అన్నారు.

శ్రమ శక్తిని నమ్ముకున్న కార్మికులకు లాభాల్లో వాటాలను పంచడంతో పాటు సంస్థ భవిష్యత్తు ప్రణాళికలు, విస్తరణ కార్యక్రమాలు, కార్పొరేట్ రంగంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కార్మికుల సంక్షేమం, అభివృద్ధి సాధించే దిశగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.

సింగరేణి సంస్థ కార్పొరేట్ రంగంతో పోటీ పడి తలెత్తుకునేలా భవిష్యత్తు పెట్టుబడులు, ప్రణాళికలతో ముందుకు వెళ్లే విషయంలో కార్మిక సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి , ఇతర మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు.

గత ప్రభుత్వ హయాంలో టెండర్లలో పాల్గొనకపోవడం వల్ల కోల్పోయిన రెండు గనులను తిరిగి సింగరేణి ఆధ్వర్యంలోకి తీసుకొచ్చే విషయంలో అన్ని మార్గాలను అన్వేషిస్తామని స్పష్టం చేశారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంతో సింగరేణి కూడా పోటీ పడుతుందని, ఆయాచిత లబ్ది కోసం ప్రయత్నించడం లేదని ముఖ్యమంత్రి చెప్పారు. సింగరేణి మనుగడ, లాభాల ఆర్జన, ప్రపంచంతో పోటీ పడటం వంటి కీలక అంశాలపై కార్మికులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమాలోచనలు చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు పోతామని చెప్పారు.

జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో రాష్ట్రం దాదాపు 7 వేల కోట్ల మేరకు ఆదాయం కోల్పోతోంది. ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. (జీఎస్టీ ) సవరణలతో ఏర్పడిన వ్యత్యాసాన్ని పూరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ విషయంలో ఉప ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తారని చెప్పారు.

మీడియా సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , గడ్డం వివేక్ వెంకటస్వామి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , షబ్బీర్ అలీ , హర్కర వేణుగోపాలరావు , ఎంపీలు పోరిక బలరాం నాయక్ , రామసహాయం రఘురామిరెడ్డి , సింగరేణి ప్రాంత ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సింగరేణి కాలరీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పైలెట్లను నిందించడం బాధ్యతారాహిత్యం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎఎఐబి) ప్రాథమిక నివేదికను కేంద్ర ప్రభుత్వం 'సెలెక్టివ్'గా విడుదల చేయడాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. విచారణ పూర్తికాకముందే పైలెట్లను నిందించడం 'బాధ్యతారాహిత్యం' అని విమర్శించింది. 'ప్రాథమిక విచారణ నివేదికను ఎంపిక చేసి, ముక్కలు ముక్కలుగా ప్రచురించడం దురదృష్టకరం. విచారణ పూర్తయ్యే వరకు, సంపూర్ణ గోప్యతను కాపాడుకోవడం ముఖ్యం' అని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ ప్రమాదంపై కోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తు జరపాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు విచారించింది. కేంద్ర ప్రభుత్వానికి, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)లకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. మాజీ పైలట్ అమిత్ సింగ్ నేతృత్వంలోని సేఫ్టీ మ్యాటర్స్ ఫౌండేషన్ ఈ పిటిషన్ దాఖలు చేసింది.













# ముఖ్యమంత్రి సాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం. అనారోగ్యం తో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన కృష్ణ మండల మురహర్దొడ్డి గ్రామానికి చెందిన కుమారి నారాయణమ్మ భర్త కుమ్మరి రాజు కి రూ. 10,000 పది వేలు చెక్కు . దయాళ్ సుదర్శన్ తండ్రి దయాళ్ ఈరప్ప కి రూ. 20,000. ఇరవై వేలు గల చెక్కులను మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు , మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మరియు మండల అధ్యక్షులు రాజప్ప గౌడ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగినది. కార్యక్రమంలో కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , యువజన కాంగ్రెస్ మండల నాయకులు పల్లె సురేష్ , మండల కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ మురహరిదొడ్డి రాకేష్, గుర్జల్ సంతోష్ పాటిల్ , మాజీ ఎంపీటీసీ నాగప్ప పాల్గొన్నారు. బి తారేష్ కృష్ణ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్.

# గృహ స్థలాలు కేటాయించి.. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని పాదయాత్ర

## ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కూడా లేకపోవడం దురదృష్టకరమం: సి పి ఎం




నివాస్ న్యూస్ చుంచుపల్లి

చుంచుపల్లి మండలం వెంకటేశ్వర కాలనీలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మహిళలు పెద్ద ఎత్తున పాదయాత్ర చేపట్టారు. వెంకటేశ్వర కాలనీ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు జరిగిన ఈ పాదయాత్రలో మహిళలు బతుకమ్మలను ఎత్తుకుని ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి,నిరుపేదలకు స్థలాలు కల్పించాలి అంటూ నినాదాలు చేశారు. కుటుంబాలతో గుడిసెలలో కష్టాల మధ్య జీవిస్తున్న తాము కూడా ప్రభుత్వ పథకాల ఫలాలను అందుకోవాలని వారు కోరుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కూడా లేకపోవడం దురదృష్టకరమని, ప్రభుత్వం తక్షణం స్పందించి గుడిసెలు వేసుకుని ఉన్న వారికి గృహ స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గుడిసెల్లో నివసిస్తున్న మహిళలు,చిన్నారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మరోసారి ద్రోహం: ఎస్.సి కె.ఎస్ -సిఐటియు




నివాస్ న్యూస్ కొత్తగూడెం

సింగరేణి లాభాల్లో 30 వేల కాంట్రాక్ట్ కార్మికులను దగా చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్.సి కె.ఎస్ -సిఐటియు సంఘం తీవ్రంగా విమర్శించింది. కేవలం రూ. 500 పెంపుతో చేతులు దులుపుకున్నారని, వేతనాల పెంపు,లాభాల వాటా వంటి అంశాలను విస్మరించారని పేర్కొంది. బోనస్ చట్టం ప్రకారం కనీసం 20% బోనస్ ఇవ్వాలి, ప్రతి కార్మికుడికి రూ. 20,000 లాభం రావాల్సిందని గుర్తుచేసింది. కానీ ప్రభుత్వం, ఎమ్మెల్యేలు,గుర్తింపు సంఘాలు ఎవ్వరూ ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆవేదన వ్యక్తం చేసింది. 6395 కోట్ల లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికుల రక్తం,శ్రమ వుందని, వారికి సరైన వాటా ఇవ్వకుండా ప్రభుత్వం దోపిడీ చేస్తోందని సంఘం ఆరోపించింది. ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదని, ఇప్పటికైనా లాభాల వాటా పునః సమీక్షించి,వేతనాలు పెంచాలని ఎస్.సి కె.ఎస్ -సిఐటియు డిమాండ్ చేసింది. లేకుంటే ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేలను కార్మికులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించింది.

# పురుగుల మందు తాగి కలెక్టరేట్‌కు..

పల్నాడు జిల్లా: నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన చట్టు బ్రహ్మం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. జొన్నలగడ్డ గ్రామంలోని తన ఇంటి స్థలాన్ని రెవెన్యూ అధికారులు మరొకరి పేరుపై నమోదు చేశారని, సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకో వడంతో ఇలా చేశానని చెప్పారు. పురుగు మందు తాగిన ఆయన కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చి అర్జీ ఇస్తుండగా వాంతులు చేసుకున్నారు. గమనించిన సిబ్బంది అతన్ని నరసరావుపేట ఏరియా అస్పత్రికి తరలించారు. ఇంటి విషయంలో బ్రహ్మయ్యకు సోదరులతో 2018 నుండి వివాదం ఉందని, నరసరావుపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పెండింగ్‌లో ఉందని అధికారులు తెలిపారు

# మెగా డి ఎస్ సి విజేతలకు నియామక ఉత్తర్వులు అందించే కార్యక్రమం హాజరుకావాలని పవన్ అన్నను ఆహ్వానించిన నారా లోకేష్




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నను ఆయన ఛాంబర్ లో ఈరోజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నాను. ఈ నెల 25న మెగా డీఎస్సీ విజేతలకు నియామక ఉత్తర్వులు అందించే కార్యక్రమానికి హాజరు కావాలని పవన్ అన్నను ఆహ్వానించాను. గత అయిదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు ప్రత్యర్థులు దాదాపు 87 కేసులు వేశారు. కూటమి ప్రభుత్వంలో తొలి ఏడాది లోనే ఇచ్చిన మాట నిలుపుకుంది. దీనివల్ల ఏళ్ళ తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ టీచర్ల కలలు సాకారం అయ్యాయని చెప్పాను.

# ఎయిరిండియా విమాన ప్రమాదం ప్రాథమిక నివేదికపై సుప్రీం అసహనం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

దిల్లీఅహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఘటనపై దర్యాప్తు పూర్తికాకముందే.. పైలట్ ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ చేశారేమో అన్నట్లుగా ప్రాథమిక నివేదిక ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు పేర్కొనడాన్ని తప్పుబట్టింది. ఇది బాధ్యతారాహిత్యమేనని తెలిపింది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రానికి నోటీసులు జారీ చేసింది.

# విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న హెూంమంత్రి అనిత.

దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.
భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం.
సుపరిపాలన అందిస్తున్న సీఎం చంద్రబాబు, పవన్,
లోకేష్ కు శక్తి, మంచి ఆరోగ్యం ఇవ్వాలని దుర్గమ్మను కోరుకున్నా.



విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

మా కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తోంది. మరో 20 ఏళ్లపాటు కూటమి ప్రభుత్వం ఉండాలని ప్రార్థించా. ఏపీపై సైకోల కళ్లు పడకూడదని దుర్గమ్మను వేడుకున్నాహెూంమంత్రి వంగలపూడి అనిత

# రంగారావు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు




భద్రాచలం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

భద్రాచలంలో కమ్మ సత్రం నందు ఏర్పాటుచేసిన ఆదర్శ రైతు పోతు రంగారావు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టి వ్యవసాయం చేసుకుంటూ ఐటిసి కంపెనీలో కాంట్రాక్టర్ గా పనిచేసే యూనియన్ తరపున ఎన్నికల్లో ఐటీసీ కాంట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికై సేవలందించిన రోజులను గుర్తు చేస్తూ ప్రముఖ కాంట్రాక్టర్ పోటు రంగారావుకి అభినందనలు తెలిపారు

# వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి రాధికగుప్తా (95) దరఖాస్తులు స్వీకరించారు.







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు రాధికగుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి రాధికగుప్తా (95) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయం, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా బతుకమ్మ పండగ,






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

బతుకమ్మ ఆడిన అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి మహిళా అధికారులు, సిబ్బంది, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ పండగ సంబరాలు ఘనంగా ప్రారంభం. బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ, తెలంగాణ ఆచార సంప్రదాయమైన బతుకమ్మ పండుగను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెవెన్యూ, సివిల్ సప్లై శాఖల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు సోమవారం శామీర్పేట కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ ఆటలతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి లు బతుకమ్మలకు కొబ్బరికాయలు కొట్టి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి లు బతుకమ్మ ఆడారు.

అలాగే జిల్లా స్థాయి మహిళా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది బతుకమ్మ ఆడారు. అందంగా రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మను మధ్యలో మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ పండగను జరుపుకొన్నారు. సాంస్కృతిక సారధులు పాడిన బతుకమ్మ పాటలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, ఆయా శాఖల మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిరు ప్రస్థానానికి 47 ఏళ్లు.

హైదరాబాద్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 22 కొణిదెల శివ శంకర వర ప్రసాద్.. చిరంజీవిగా మారి నేటికి 47 ఏళ్లు. సరిగ్గా 47 ఏళ్ల క్రితం.. ఇదే రోజు 'ప్రాణం ఖరీదు' సినిమా విడుదలైంది. చిరంజీవిని వెండి తెరకు పరిచయం చేసిన చిత్రమది. ఆ తరవాత చిరంజీవి అంచలంచెలుగా ఎదిగి సుప్రీం హీరోగా, మెగాస్టార్ గా ఎదిగిన వైనం అందరికీ చిరపరిచితమే. ఒక్కో అడుగూ వేసుకొంటూ.. ఒక్కో మెట్టూ ఎక్కుతూ.. ఒక్కో ఇటుకా పేర్చుకొంటూ ఇప్పుడు ఏకంగా ఓ సామ్రాజ్యాన్ని స్థాపించారు మెగాస్టార్. ఇండస్ట్రీ రికార్డులు ఎలా కొట్టాలో, వాటిని ఎలా తిరిగరాయాలో చిరంజీవికి తెలిసినంతగా ఇంకెవ్వరికీ తెలీదేమో..? నటనలో, స్టైల్ లో, డాన్స్ లో, ఎంటర్టైన్‌మెంట్ పంచడంలో.. చిరు ఓ ప్రత్యేకమైన దారి ఏర్పాటు చేసుకొన్నారు. ఆ దారే చాలామంది హీరోలకు రహదారిగా మారి.. స్ఫూర్తిని పంచింది. మాస్ హీరో ఎలా ఉండాలో, ఎలా ఉంటాడో వెండి తెరకు చూపించిన స్టార్ చిరంజీవి. నేల, బెంచి, బాల్కనీ..



ఈ కేటగిరీలన్నీ ఏకం చేసి.. అందర్నీ అభిమానులుగా మార్చుకొన్న స్టార్ చిరంజీవి. అందుకే 47 ఏళ్ల ఈ ప్రస్థానం ఇంకా దిగ్విజయంగా సాగుతూనే ఉంది. ఈ ప్రయాణంలో 155 చిత్రాల్ని పూర్తి చేసుకొన్నారు. రాబోయే మూడేళ్లలో కనీసం మరో 5 సినిమాలైనా చేయగలరు. మెగాస్టార్ 50 ఏళ్ల పండగను.. ఇండస్ట్రీ అంతా ఘనంగా జరుపుకోవాల్సిన అవసరం ఉంది. ఆ తరుణం కోసం మెగాఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తన నటనా ప్రస్థానంలో 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తన అభిమానులకు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు చిరంజీవి. ప్రేక్షకుల ఆశీస్సుల వల్లే ఈ ప్రయాణం సాధ్యమైందని, తనకొచ్చిన అవార్డులు, రివార్డులూ, పేరు ప్రఖ్యాతులూ.. ఇవన్నీ అభిమానుల ఆశీర్వాదబలం వల్లే అని, ఇక ముందు కూడా ఈ అభిమానం, ప్రేమ ఇలానే కొనసాగాలని ట్వీట్ చేశారు చిరంజీవి.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు ఆగ్రహం

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22 హరీష్ రావు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో మాజీ మంత్రి హరీష్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా పామాయిల్ ఫ్యాక్టరీలో పామాయిల్ ఉత్పత్తికి సేకరించిన పంటను పరిశీలించారు. ఇక, ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో కాంగ్రెస్ పాత్ర ఆరో వేలు లాంటిది అన్నారు. మొదట్లో నర్మెట్టలో ఫ్యాక్టరీ పెట్టినప్పుడు సిద్దిపేట జిల్లా నర్మెట్ట, జనగామ జిల్లా నర్మెట్టనా అని కాంగ్రెస్ నేతలు వెతికారు. అలాంటి వారు నేడు జేబులో కత్తెర పట్టుకుని ఎప్పుడెప్పుడు రిబ్బన్ కత్తిరిద్దాం అని తిరుగుతున్నారు.. ఈ కాంగ్రెస్ నాయకులు తీరు మందికి పుట్టిన పిల్లలను మా పిల్లలు అని ముద్దాడినట్టు ఉందని పేర్కొన్నారు. ఇక, ఈ ఫ్యాక్టరీ బి ఆర్ ఎస్ హయాంలో వచ్చింది.. మా ప్రభుత్వ హయాంలోనే 75



శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన 25 శాతం పనులు కాంగ్రెస్ పార్టీ చేసింది.. ఒక వేళ ఈ ఫ్యాక్టరీ పనులు 75 శాతం కాకపోతే దీన్ని కూడా వేరే చోటికి తరలించేవారు హరీష్ రావు.

# మంగళవారం రోజుమేడారంలో పర్యటించనున్న సీఎం వంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

మంగళవారం 23న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మేడారంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సమ్మక్క, సారలమ్మ గద్దెలను పరిశీలించి.. వాటి అభివృద్ధి, మహాజాతర ఏర్పాట్లకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించడానికి మంత్రి సీతక్క సోమవారంరోజు మేడారం వెళ్లనున్నారు.

# పోలీసుల పై దాడి చేసిన బీహార్ కార్మికులుపలువురికి గాయాలు



సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద తీవ్ర ఉద్రిక్తత పోలీసులపై కర్రలు, రాళ్లతో దాడికి దిగిన బీహార్ కార్మికులు బీహార్ కార్మికుల దాడిలో రెండు పోలీస్ వాహనాలు ధ్వంసం నిన్న డెక్కన్ సిమెంట్‌లో పనిచేస్తున్న సమయంలో గాయపడిన ఓ కార్మికుడు మిర్యాలగూడలోని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి న్యాయం చేయాలని కంపెనీ ఎదుట కార్మికుల ఆందోళన చెదరగొట్టే సమయంలో కార్మికులకు పోలీసులకి మధ్య ఘర్షణ.. దీంతో పోలీసులపై దాడికి దిగిన కార్మికులు

# బ్లడ్ గ్రూప్ మార్చి రక్తం ఎక్కించిన ఘటనలో రోగి జ్యోతి పరిస్థితి విషమం



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం జ్యోతి అనే రోగికి ఓ – పాజిటివ్‌కు బదులు బీ పాజిటివ్ బ్లడ్ ఎక్కించిన ఆసుపత్రి సిబ్బంది రోగి పరిస్థితి విషమిస్తుందని, ఆమె ప్రాణాలకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేసిన వైద్యులు తమ వద్ద ట్రాన్స్‌ఫ్యూషన్ విభాగం లేదని, జ్యోతిని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని కుటుంబసభ్యులకు తెలిపిన డాక్టర్లు తమ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, తన భార్యను కాపాడాలని వేడుకున్న భర్త రాజు తెల్ల, ఎర్ర రక్తకణాలు, ప్లేట్‌లేట్స్ సంఖ్య తగ్గడంతో ఆసుపత్రిలో చేరిన కాజీపేట మండలం అయోధ్యపురానికి చెందిన జ్యోతి.

# సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఫేక్ నోట్స్ కలకలం




సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

కూరగాయలు అమ్మే వృద్దులే టార్గెట్ ఫేక్ నోట్స్ చెలామణికి పాల్పడుతున్న ముఠా ఒకే నంబర్‌తో రూ.200 నోట్లు ప్రత్యక్షం కావడంతో బయటకొచ్చిన విషయం.

# తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు వడివడిగా అడుగులేస్తున్నారు.



విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

సనాతన ధర్మ సంప్రదాయంలో శక్తి ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది. ఆ శక్తి రూపాల్లో అత్యంత పవిత్రం.. శ్రీ బాలా త్రిపురసుందరి దేవి. అమ్మవారు శ్రీ విద్యా ఉపాసనలో బాలరూపిణి తల్లి స్వరూపంగా, విశ్వాన్ని కాపాడే కరుణామయి శక్తిగా ఆరాధించబడుతున్నారు.

అవతార విశిష్టత:

బాలా త్రిపురసుందరి దేవి చిన్న వయసులోనూ సర్వజ్ఞత, సర్వశక్తులను కలిగి ఉన్న దివ్యరూపిణి. అమ్మవారి రూపం బాలిక వలె సుందరంగా ఉండటమే కాక, ఆ రూపంలో అంతులేని దైవ గాంభీర్యం నిక్షిప్తమై ఉంటుంది. "త్రిపురసుందరి" అనే పదమే మూడు లోకాలను తన సౌందర్యం, శక్తి, కరుణతో ఆకర్షించే తల్లిని సూచిస్తుంది.

భక్తుల జీవితంలో సౌఖ్యం, ఐశ్వర్యం, జ్ఞానం ప్రసాదించడమే ఈ అమ్మవారి అవతారం యొక్క లక్ష్యం. ప్రత్యేకంగా బాలరూపంలో దర్శనమివ్వడం ద్వారా నిర్దోషత్వం, పావిత్ర్యం, సులభ సాంద్రతను మానవాళికి బోధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

ఆరాధనా ప్రాధాన్యం:

బాలా త్రిపురసుందరి దేవిని ఆరాధించడం ద్వారా.. విద్యా, బుద్ధి, వాక్చాతుర్యం లభిస్తాయని..

జీవితంలో అడ్డంకులు తొలగిపోతాయని.. కుటుంబంలో సౌఖ్యం, శాంతి నెలకొంటుందని..

ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారికి సత్వర సాఫల్యం వస్తుందని భక్తుల విశ్వాసం.

ఆధ్యాత్మిక సందేశం

బాలా త్రిపురసుందరి రూపం మనకు ఒక శాశ్వత సందేశం ఇస్తుంది:

శక్తి వయసుతో కాక, ఆత్మస్వరూపంతో నిర్ణయించబడుతుంది. చిన్నారి రూపంలోనూ మహా శక్తి దాగి ఉంటుందని తల్లి చూపిస్తుంది. ఇది మానవునికి వినయం, పావిత్ర్యం, శక్తిం ఈ మూడు ఒకేసారి ఎలా కలిసివుండగలవో బోధిస్తుంది.

ముగింపు

భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ, కరుణాస్వరూపిణిగా కాపాడే బాలా త్రిపురసుందరి దేవి ఆరాధన, నేటికీ విశేషంగా కొనసాగుతోంది. ఆమె అవతారం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని అందించడమే కాక, నిత్యజీవితంలో సౌభాగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. జై దుర్గా భవాని.. జైజై దుర్గా భవాని

# సింగరేణి కార్మికులకు 34%లాభాల బోనస్?



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటించారు సంస్థ లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు పంచాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలిపారు. ఒక్కొక్క కార్మికుడికి బోనస్ గా 1,95,610 పంపిణి చేయనున్నట్లు తెలిపారు. మొత్తంగా రూ"6,394 కోట్లు అర్జించిందని వివరించారు. దీపావళికీ కూడా బోనస్ ఇస్తామని తెలిపారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో గణనీయ మైన లాభాలు సాధించే అవకాశం ఉంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.3 వేల కోట్ల లాభాలు రాబోయే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. గత ఏడాది 2023–24,లో సింగరేణి రూ.2,412 కోట్ల లాభాలను అందుకుంది. అందులో 33 శాతం మేరకు రూ.796 కోట్లను కార్మికుల కు లాభాల వాటా రూపం లో తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసింది. ఈసారి లాభాలు మరింత పెరగనున్న నేపథ్యంలో, కార్మిక సంఘాలు లాభాల వాటా శాతం కూడా పెంచాలని రాష్ట్ర సర్కార్ ను కోరుతున్నాయి. ముఖ్యంగా, 35 శాతం లాభాలను కార్మికులకు కేటాయించాలని సింగరేణి యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి.అయితే, లాభాల శాతం పెరిగితే దాదాపు రూ.900 కోట్ల వరకు కార్మికులకు లాభాల వాటా పంపిణీ చేసే అవకాశం ఉందని సమాచారం. ఈ నిర్ణయాన్ని తెలంగాణ సర్కార్ నేడు ప్రకటించే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై సింగరేణి ఉద్యోగులు, కార్మిక సంఘాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఇవాళ రాష్ట్ర సచివాల యంలో ఉదయం 11 గంటలకి సింగరేణి కార్మిక సంఘాల నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, ఇతర మంత్రులు పాల్గొనే అవకాశం ఉంది.

# కవితకు కేసీఆర్ ఆహ్వానం..?

హైదరాబాద్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 22 తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా కల్వకుంట్ల కవిత వ్యవహారం హాట్ టాపిక్ అయింది. భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోయిన తర్వాత, చోటు చేసుకున్న పరిణామాలు ఆ పార్టీ అధినేత కేసిఆర్ ను మరింత ఇబ్బంది పెడుతున్నాయి. అధికారంలో ఉన్న సమయంలో.. విపక్షాలను నానా ఇబ్బందులు పెట్టిన బిఆర్ఎస్, ఇప్పుడు కుటుంబ సమస్యలతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. కవితను శాంతింప చేయాలని కేసిఆర్ ఎన్నిసార్లు ప్రయత్నాలు చేసినా సరే లాభం లేకుండా పోయింది. నేరుగా మాజీ మంత్రి హరీష్ రావు ను లక్ష్యంగా చేసుకుని కవిత విమర్శలు చేశారు. దీనితో కవితను కేసీఆర్ సస్పెండ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఇప్పుడు కవిత జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందంటూ కూడా ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి అప్రమత్తమైంది. కవిత పోటీ చేస్తే ఖచ్చితంగా తమ పార్టీ ఓట్లు చీలుతాయి అనే భావనలో ఆ పార్టీ అధిష్టానం ఉంది. తెలంగాణ జాగృతి



నుంచి కవిత మాజీ ఎమ్మెల్సీ అలీ ఖాన్ ను పోటీలో నిలబెట్టే అవకాశం ఉందంటూ వార్తలు వస్తున్నాయి. దీనితో మాజీ సీఎం కేసీఆర్ కవితను ఎర్రవల్లి ఫామ్ హౌస్ కు పిలిచినట్లు సమాచారం. ఆమెతో చర్చలు జరపాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. కవితను పోటీ నుంచి తప్పిస్తే తమకు ఎటువంటి ఇబ్బంది ఉండదు అనే భావనలో కూడా బీఆర్ఎస్ నాయకత్వం ఉంది. ఒకవేళ కవిత పోటీ చేస్తే పార్టీ ఓట్లు చీలడమే కాకుండా అది అధికార పార్టీకి లాభం చేసే అవకాశం ఉండవచ్చు అంటూ రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కవితకు పడటం సంగతి పక్కనపెడితే, బీఆర్ఎస్ ఓట్లు మాత్రం కవితకు కొంత పడే అవకాశాలు జూబ్లీహిల్స్ లో ఉన్నాయి. రెండు మూడు రోజుల్లో కవితతో కేసీఆర్ చర్చలు జరిపి, ఆమెను శాంతింప చేస్తారంటూ కూడా ప్రచారం జరుగుతోంది. కవితతో కేటీఆర్ మాట్లాడే ప్రయత్నం చేసిన లాభం లేకుండా పోయిందని, అందుకే కేసిఆర్ నేరుగా రంగంలోకి దిగారు అంటున్నాయి ఆ పార్టీ వర్గాలు. ఇక బీహార్ అసెంబ్లీ ఎన్నికల తో పాటుగా ఉప ఎన్నికలు జరిగే అవకాశం కనబడుతోంది. నవంబర్ లేదా డిసెంబర్ లో ఎన్నికలను నిర్వహించనుంది కేంద్ర ఎన్నికల సంఘం.

# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు!

## బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళ మంత్రులు కొండ సురేఖ,సీతక్క,







హన్మకొండ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ఆదివారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి, పల్లె పట్టణం, అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో మహిళలు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పువ్వులను పేర్చి సందడిగా ఆడి పాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మొదటి రోజు హన్మకొండ లోని వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. హనుమకొండలో బతుకమ్మ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా శ్రీకారంచుట్టింది. పూల పండుగను ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క లాంఛనంగా ప్రారంభించారు. బతుకమ్మ కార్నివాల్‌కు పెద్దసంఖ్యలో మహిళామణులు తరలి వచ్చారు. మంత్రులు సురేఖ, సీతక్క మగువలతో కలిసి బతుకమ్మ వేడుకలో ఆడిపాడారు. కూకట్‌పల్లిలో మహిళలు, యువతులు బతుకమ్మ వేడుకలు చేసుకున్నారు. అందంగా పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో సందడిగా గడిపారు.

అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు హనుమకొండ వేదికైంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున పదిరోజులు ఘనంగా వేడుకలు జరుపుతుండగా తొలిరోజు ఏకశిలానగరంలోని చారి త్రక వేయిస్తంభాల గుడిలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటేలా నిర్వ హించారు. ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు.


ఉత్సవాలకు మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ కావ్య సహా ప్రజాప్రతి నిధులు హాజరయ్యారు.

బతుకమ్మ ఆటపాటలతో వేయిస్తంభాల ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఎక్కడ చూసిన ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రులు :మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్క మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే పూలపం డుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో సంతోషాలు విరబూయా లని ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వం పదిరోజులపాటు వివిధ చారిత్రక, పర్యాటక ప్రదేశాల్లో వేడుకలు నిర్వహి స్తోందని వివరించారు.

# సిందూర్' పార్ట్ 2.. పాక్ తీరుపై ఆధారపడి ఉంటుంది: రాజ్‌నాథ్

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22 ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కేవలం తాత్కాలికంగానే నిలిపివేశామని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 'సిందూర్' పార్ట్ 2.. పాక్ తీరుపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. పాక్ ఉగ్ర కార్యకలాపాలు కొనసాగిస్తే.. ఆ దేశానికి తగిన విధంగా బదులిస్తామని హెచ్చరించారు. మొరాకో పర్యటనలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



# స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. 2011 జనాభా లెక్కల ఆధారంగా స్థానిక సంస్థల రిజర్వేషన్ల ఖరారు చేయాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 23 నాటికి రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు.బి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం జడ్పీటీసీ, జడ్పీ చైర్‌పర్సన్, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ప్రక్రియను ఖరారు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశించారు. కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జడ్పీల సీఈవోలు, జిల్లా పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు సీఎస్. ఈ నైపథ్యంలో జరగనున్న ఎన్నికలకు సన్నద్ధం కావాలని, బీసీలకు కులగణన సర్వే ద్వారా 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేయాలని.. రిజర్వేషన్ల ఖరారు వివరాలను బయటికి వెల్లడించరాదని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. 2011 జనాభా లెక్కల ఆధారంగా స్థానిక సంస్థల రిజర్వేషన్ల ఖరారు చేయాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 23 నాటికి రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు.


# హైడ్రా కూల్చివేతల్లో ఉద్రిక్తతఎందుకంటే




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

గాజులరామారంలో ఇవాళ(ఆదివారం) హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఈ కూల్చివేతల్లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. గాజులరామారం పరిధిలోని ప్రభుత్వ సర్వే నెంబర్ – 307లో కూల్చివేతలు చేపట్టారు హైడ్రా అధికారులు. గాజులరామారం పరిధిలోని దేవేంద్రనగర్, బాలయ్య నగర్, హబీబ్ నగర్ కాలనీలో కూల్చివేతలు చేపట్టింది హైడ్రా. హబీబ్ నగర్‌లో కూల్చివేతలు చేపట్టిన సిబ్బందిపై ఎదురు దాడికి దిగారు బస్తీ వాసులు. బందోబస్తులో ఉన్న పోలీసులతో పాటు, కూల్చివేతలు చేపట్టిన హైడ్రా జేసీబీలపై రాళ్ల దాడి కురిపించారు బస్తీ వాసులు. రాళ్లదాడిలో పోలీసు అధికారితో పాటు, జేసీబీ అద్దాలు పగిలాయి. వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ దాడికి కారణమైన వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కి తరలించారు. కూల్చివేతలు జరిగే ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. కాగా, గాజులరామారంలో ఆదివారం హైడ్రా బిగ్ ఆపరేషన్ చేపట్టింది. సర్వే నెంబర్ –307లో అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేస్తుంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కూల్చివేతలను అడ్డుకున్నారు స్థానికులు. స్థానికులకు, హైడ్రా అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఉన్న తమ ఇళ్లను కూల్చి వేస్తున్నారంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దేవేందర్ నగర్, బాలయ్య బస్తి, పోచమ్మ బస్తీలు వందలాది ఇళ్లను నేలమట్టం చేసింది హైడ్రా. ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలోకి తీసుకుంది హైడ్రా.

# వైద్యుల నిర్లక్ష్యానికి నిండు గర్భిణీ మృతి



వికారాబాద్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

తెలంగాణ వికారాబాద్ జిల్లా తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యానికి నిండు గర్భిణీ మృతి చెందింది. కొడంగల్ తాలూకా రావులపల్లికి చెందిన అఖిల(23) పురిటి నొప్పులతో ఆదివారం అర్ధరాత్రి ఆసుపత్రిలో చేరింది. అంతా బానే ఉందని చెప్పి ఉన్నట్టుండి వైద్యులు మాట మార్చి వేరే ఆసుపత్రికి తీసుకెళ్లాలంటూ బలవంతంగా డిశ్చార్జ్ చేశారు. ఇంతలోనే కడుపులో బిడ్డతో పాటు తల్లి కూడా మరణించారు.

# 13,217 గ్రామీణ బ్యాంకు పోస్టులకు నోటిఫికేషన్!




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకిం గ్,పర్సనల్ సెలక్షన్ గ్రామీణ బ్యాంకుల్లో 13,217 పోస్టు ల భర్తీకి దరఖాస్తు గడువు ఈనెల 21 తో ముగిసింది, అభ్యర్థుల కోరిక మేరకు ఐబీపీఎస్ ఈ నెల 28 వరకు పొడిగించింది. ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, ఇంటర్వ్యూ, ప్రొవిజనల్ అలాట్‌మెంట్ ద్వారా ఎంపిక ఉంటుంది. ఏపీ గ్రామీణ బ్యాంక్‌లో 152, తెలంగాణ గ్రామీణ్ బ్యాంక్‌లో 798 పోస్టులు ఉన్నాయి. ఐబీపీఎస్ గ్రామీణ బ్యాంకుల్లో 13,217 ఆఫీసర్స్ (స్కేల్ 1, 2,3) ఆఫీస్ అసిస్టెంట్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏదైనా డిగ్రీ కొన్ని పోస్టులకు స్పెషలైజ్డ్ డిగ్రీ అవసరం ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

అభ్యర్థుల వయోపరిమితి సెప్టెంబర్ 1 నాటికి ఆఫీస్ అసిస్టెంట్లకు 18 నుంచి 28 ఏళ్ల మధ్య, ఆఫీసర్ స్కేల్ 1 పోస్టులకు 18 నుంచి 30 ఏళ్ల మధ్య, ఆఫీసర్ స్కేల్ 2 పోస్టులకు 21 ఏళ్ల నుంచి 32 ఏళ్ల మధ్య, ఆఫీసర్ స్కేల్ 3 పోస్టులకు 21 ఏళ్ల నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ గల అభ్యర్థులకు వయోపరి మితిలో సడలింపు కలదు.

దరఖాస్తు ఫీజు ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ వారికి రూ.175, మిగతా వారికి రూ.850. ప్రాథమిక పరీక్షలు నవంబర్ లేదా డిసెంబర్‌లో, ప్రధాన పరీక్షలు డిసెంబర్‌లో లేదా ఫిబ్రవరి 2026లో నిర్వహించబడతాయి. ఆఫీసర్స్ పోస్టుల ఇంట ర్వ్యూలు జనవరి – ఫిబ్రవరి 2026లో జరుగుతాయి. తుది ఫలితాలు, ప్రొవిజన ల్ అలాట్‌మెంట్ ఫిబ్రవరి లేదా మార్చి 2026లో ప్రకటించబడతాయి. పూర్తి వివరాలకు www.ibps.in ను విజిట్ చేయండి.

# దారుణం. పండుగ పూట తల్లిదండ్రులను చంపిన కొడుకు



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

తెలంగాణ మేడ్చల్ మాల్కాజిగిరిలో పండుగ పూట దారుణ ఘటన చోటు చేసుకుంది. నేరేడ్‌మెట్ పీఎస్ పరిధిలోని సాయి నగర్‌కు చెందిన శ్రీనివాస్ గత కొద్ది రోజులుగా మానసిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాడు. నెల క్రితం ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత తల్లిదండ్రులు అతడిని ఇంటికి తీసుకొచ్చారు. మెంటల్ ఆసుపత్రిలో చేర్చారనే కోపంతో ఆదివారం అర్ధరాత్రి తల్లిదండ్రులను దారుణంగా హతమార్చాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

# దేశమంతటా బీహార్ తరహా ఓటర్ల జాబితా సవరణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22

బీహార్ లో చేపట్టిన ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను చేపట్టాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఓటర్ల జాబితాలోని లోపాలను చూపించి ఓట్ల చోరీ అంటూ రాహుల్ గాంధీ చేస్తున్న ప్రచారం.. పోల్ బాడీ మీద ప్రజల్లో నమ్మకం తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలన్నింటికీ చెక్ పెట్టాలని నిర్ణయించుకుంది . బీహార్ లో చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్లో .. తీసేసిన ఓట్లను ఎందుకు తీసేశారో కారణం కూడా స్పష్టంగా చెప్పారు. ఆ తరహాలో ఇప్పుడు .. ఓటర్ల జాబితాలో ఉన్న లోపాలన్నింటినీ సరిదిద్దాలని నిర్ణయించారు.బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%ూ×=%) 2025లో ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా చేపట్టిన పెద్ద కసరత్తు. గత 20 సంవత్సరాల్లో పట్టణీకరణ, కార్మికుల వలసల వల్ల వచ్చిన డూప్లికేట్ ఎంట్రీలు, దొంగ ఓట్లను తొలగించడానికిబీ కేవలం పౌరులు మాత్రమే జాబితాలో ఉండాలన్న లక్ష్యంగా చేపట్టారు. మొత్తం 8 కోట్ల ఓటర్లకు ఫారమ్‌లు పంపిణీ చేశారు. 2003 జనవరి 1 నాటి ఓటర్లకు అదనపు డాక్యుమెంట్లు అవసరం లేదు. 2003 తర్వాత రిజిస్టర్ అయిన 3 కోట్ల మంది ధృవీకరణ చూపించాల్సి ఉంటుంది. దేశమంతటా ఇవే రూల్స్ అమలు చేసే అవకాశం ఉంది. ఓటర్ల జాబితాల అంశం ప్రతి సారి వివాదాస్పదమవుతోంది. అధికారంలో ఉన్న రాజకీయపార్టీలు.. కుట్రపూరితంగా అధికారాన్ని నిలబెట్టుకునేందుకు తప్పుడు మార్గాల్లో ప్రయత్నించడం వల్ల సమస్యలు వస్తున్నాయి. గత వైసీపీ హయాంలో అధికారుల్ని సైతం బెదిరించి వేల దొంగ ఓట్లు చేర్పించడం.. అసలైన ఓటర్లను తొలగించడం వంటివి ఏపీలో జరిగాయి. ఇవి అత్యంత ప్రమాదకరంగా మారాయి. చాలా చోట్ల ఇలాంటివి జరుగుతున్నాయి. %ూ×=% ప్రక్రియతో అన్ని లోపాలను తొలగించే అవకాశం ఉంది.

# తెలంగాణ రైతులకు శుభవార్త.. అదనంగా 1.17 లక్షల టన్నుల యూరియా

హైదరాబాద్ నివాస్ న్యూస్



సెప్టెంబర్ 22 బతుకమ్మ పండుగ వేళ. రైతులకు కేంద్రం శుభవార్త చెప్పింది. రైతులకు పెద్ద ఉపశమనం కలిగించే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చేసిన అభ్యర్థనల మేరకు సెప్టెంబర్ నెలకు తెలంగాణకు దిగుమతి చేసుకున్న యూరియాను అదనంగా కేటాయించడానికి కేంద్రం ఆమోదం తెలిపింది. అదనపు కేటాయింపుల్లో దాదాపు 60,000 మెట్రిక్ టన్నులు ఇప్పటికే రవాణాలో ఉన్నాయి. మరో 50,000 మెట్రిక్ టన్నులు వచ్చే వారం నాటికి రాష్ట్రానికి చేరుకుంటాయని భావిస్తున్నారు. ప్రస్తుత నెలలో ఇప్పటివరకు తెలంగాణకు 1.44 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందిందని అధికారులు తెలిపారు. కాకినాడ, విశాఖపట్నం, గంగవరం, మంగళూరు, జైగఢ్, కృష్ణపట్నంతో సహా ప్రధాన ఓడరేవుల ద్వారా తాజా సరఫరాలు జరుగుతున్నాయి. కాకినాడ నుంచి 15,900 మెట్రిక్ టన్నులు, విశాఖపట్నం నుంచి 37,650 మెట్రిక్ టన్నులు, గంగవరం నుంచి 27,000 మెట్రిక్ టన్నులు, మంగళూరు నుంచి 8,100 మెట్రిక్ టన్నులు, జైగఢ్ నుంచి 16,200 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం నుంచి 13 వేల మెట్రిక్ టన్నులు కేటాయింపులు ఉన్నాయి. ముఖ్యంగా రైతుల నుండి డిమాండ్ పెరగడం, వర్షాలు ఎక్కువ భూమిని సాగులోకి తీసుకురావడంతో, ఎరువుల సరఫరా సజావుగా ఉండేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెస్తోంది. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఢిల్లీలో కేంద్ర రసాయనాల మంత్రిని, సీనియర్ అధికారులను పలుమార్లు స్వయంగా కలిసి అత్యవసర అవసరాన్ని ఎత్తిచూపారని, దీనితో కేంద్రం సానుకూల స్పందన వచ్చిందని ఒక అధికారి తెలిపారు. తెలంగాణకు యూరియాను అందించే కీలకమైన దేశీయ వనరులలో ఒకటైన రామగుండం ఎరువుల కర్మాగారం గత 90 రోజులుగా సాంకేతిక కారణాల వల్ల మూసివేయబడిందని అధికారులు ఎత్తి చూపారు. యూనిట్‌లో కార్యకలాపాల పునరుద్ధరణను వేగవంతం చేయాలని మంత్రి కేంద్రాన్ని కోరారు, దీనికి కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా స్పందించినట్లు సమాచారం. "ఎరువుల కొరత రాకుండా, సాగుకు ఎలాంటి అంతరాయం కలగకుండా మేము హామీ ఇస్తున్నాము. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యూరియా సరఫరాలను నిరంతరాయంగా నిర్వహించడానికి రాష్ట్రం కేంద్రంతో సమన్వయం చేసుకుంటూనే ఉంటుంది" అని మంత్రి ఇక్కడ ఒక ప్రకటనలో హామీ ఇచ్చారు.

# జూబ్లీహిల్స్అభ్యర్థిపై కాంగ్రెస్ క్లారిటీ ఇస్తే ప్లస్!

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22



జూబ్లిహిల్స్ ఉపఎన్నిక అనివార్యం. బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు నోటిఫికేషన్ రావడం ఖాయం. దీనిపై స్పష్టత ఉంది కాబట్టి బీఆర్ఎస్ చాలా పేర్లు పరిశీలించినప్పటికీ చివరికి మాగంటి సునీతకే చాన్స్ ఇవ్వాలని నిర్ణయించుకుంది. అధికారికంగా ప్రకటించకపోయినా.. అనధికారికంగా క్లారిటీ ఇచ్చింది. దాంతో ఆమె జూబ్లిహిల్స్ లో ప్రచారం చేసుకుంటున్నారు. బీజేపీ తరపున లంకల దీపక్ రెడ్డి పోటీ చేసే అవకాశం ఉంది. అ పార్టీలో పేర్లు ఎక్కువగా ప్రచారంలోకి రావు. కానీ కాంగ్రెస్ పార్టీదే భిన్నమైన రాజకీయం. ఆ పార్టీలో ఎక్కడెక్కడి నేతలంతా రేసులోకొచ్చేస్తారు. గందరగోళానికి కారణం అవుతారు. ఇప్పుడు అదే జరుగుతోంది.

దానం నుంచి అంజన్న వరకూ అందరూ అభ్యర్థులే

జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో గెలిస్తే మంత్రి పదవి ఇస్తుందన్న నమ్మకంతో ఉన్న నేతలు.. అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యమంత్రి గెలుపు బాధ్యతను తీసుకుంటారు. టిక్కెట్ వస్తే చాలు తమ పనేమీ ఉండదని అనుకుంటున్నారు. అందుకే ఎవరూ తగ్గడం లేదు. అందరూ తాము రేసులో ఉన్నామంటున్నారు. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ నుంచి ఎమ్మెల్యే దానం పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఎప్పుడో యాభై ఏళ్ల కింద మంత్రిగా చేసిన లీడర్ కుమార్తె కూడా నేనున్నా అని ప్రచారం చేసుకుంటున్నారు. ఇలాంటి ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ గందరగోళంలో పడుతోంది.

నామినేషన్ల చివరి రోజు అభ్యర్థిని ప్రకటిస్తే జరిగే నష్టం చాలా ఎక్కువ !


కాంగ్రెస్ పార్టీలో ఓ సంప్రదాయం ఉంది. దాని ప్రకారం.. అభ్యర్థిని చివరి క్షణం వరకూ ప్రకటించరు. అందరికీ ఆశ చూపిస్తారు. చివరికి టిక్కెట్ దక్కిన ఒక్కరు తప్ప అందరూ అసంతృప్తికి గురై పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తారు. తప్పని ఎన్నిక అని తెలిసినప్పుడు ముందుగానే అభ్యర్థిపై అందరికీ క్లారిటీ ఇస్తే మిగిలిన వాళ్లు ఆశలు పెట్టుకోరు. కానీ అలాంటి పనులు మాత్రం చేయలేకపోతున్నారు. రేవంత్ రెడ్డి .. నవీన్ యాదవ్ ను అభ్యర్థిని పెట్టాలని అనుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. అధికారికంగా ప్రకటించకపోయినా ఆయనే అభ్యర్థి అవుతారని గట్టి సంకేతాలను ఇస్తే మిగిలిన వాళ్లు సైలెంట్ అవుతారు. కానీ ఆ పని కూడా చేయలేకపోతున్నారు.

తేడావస్తే కాంగ్రెస్ కు మైనస్సే!

ఉపఎన్నికల్లో అధికార పార్టీ అనే అడ్వాంటేజ్ ఉంటుంది.కానీ ఈ ఎన్నిక జరుగుతోంది..సిటీలో. అది కూడా జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో . అందుకే సెంటిమెంట్లు, పార్టీల బలాబలాలు పని చేయవు. రాజకీయ వ్యూహాలే కీలకం. ఈ విషయంలో కాంగ్రెస్ మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. కానీ అంతా హైకమాండ్ ఆదేశాల మీదనే జరగాల్సి ఉండటంతో.. ఏ నిర్ణయానికీ క్లారిటీ లేకుండా పోతోంది.

# రాజీవ్ పార్క్ అభివృద్ధికి 3 కోట్ల నిధులు మంజూరు చేయించిన జగ్గారెడ్డి.





సంగారెడ్డి, సెప్టెంబర్ 22, నివాస న్యూస్..

పదేళ్ల పాటు సౌకర్యాలు లేకుండా నిరుపయోగంగా ఉన్న రాజీవ్ పార్క్ ను నెల రోజుల్లో అన్ని సౌకర్యాలతో సంగారెడ్డి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలి అని టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. డిజైన్ అండ్ ఆర్కిటెక్ట్, కన్సల్టేషన్ ప్రతినిధులతో సోమవారం రాజీవ్ పార్క్ ను జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి సందర్శించారు. మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ పార్క్ అభివృద్ధికి 3 కోట్లు మంజూరు అయ్యాయి అని, 2004 ఎమ్మెల్యే అయిన తర్వాత 2005 లో బొబ్బిలి కుంటకు ఆనుకుని ఉన్న స్థలంలో రాజీవ్ పార్క్ కు శంకుస్థాపన చేయడం జరిగింది. ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిల హయాంలో పనులు జరిగి పూర్తయ్యాయి. సమైక్య రాష్ట్రంలో పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ పార్క్ లో మ్యూజికల్ ఫౌంటేన్, చిల్డ్రన్ పార్క్, ప్లే ఏరియా ఏర్పాటు చేశాను. 2014 నుండి 2018 వరకు పార్క్ కుంటుబడి పోయింది. చాలా మంది ఈ విషయంలో కాంప్లైంట్ చేసినప్పటికీ, ప్రభుత్వం మనది కాదు, ఎమ్మెల్యే గా లేను కాబట్టి ఏమి చేయలేకపోయాను. నేను మొన్న ఎన్నికల్లో ఓడిపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి నిధులు తీసుకువస్తున్న అని, నియోజకవర్గంలో పనులు జరగడం కోసం ప్రోటోకాల్ ఉండాలి అందుకే నిర్మలకు కార్పొరేషన్ పదవి ఇస్తున్నా అని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారు. ఈ మధ్య కాలంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ అండ్ కమిషనర్ శ్రీదేవినీ కలిశాను. ఆమెకు రాజీవ్ పార్క్ కోసం 15 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. ఆమె అత్యవసర పనులు కోసం 3 కోట్లు ఇస్తా అనడంతో అందుకు తగ్గ ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. 3 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. 3 కోట్ల తో ఏ ఏ పనులు చేయాలో కన్సల్టెంట్, అర్చిటెక్ట్ ప్రతినిధులకు జగ్గారెడ్డి సూచించారు. పార్క్ లో పెరిగిన గడ్డినీ తొలగించి లాండ్ స్కేప్ చేయండి. ఉన్న చెట్లను తొలగించకుండా పనులు జరగాలి. కొత్త గ్రాస్, చిల్డ్రన్ పార్క్, లేటెస్ట్ గా ఏమి చేయొచ్చో చూడండి అని సూచించారు. పార్క్ లో ఎక్కువ వెలుతురు ఉండేలా హై మాస్ట్ లైట్స్, దగ్గర దగ్గరగా లైటింగ్ ఏర్పాటు చేయాలి. చిల్డ్రన్ పార్క్ లో ఒక ఫీట్ మేర ఫైన్ సాండ్ ఏర్పాటు చేయాలి. జెంట్స్, లేడీస్ కు సెపరేట్ గా 6 వాష్ రూంలు ఏర్పాటు చేయండి. పార్క్ కు కొత్త ఆర్చ్ ఏర్పాటు చేయండి. కొత్త జిమ్ పరికరాలు ఏర్పాటు చేయండి, జిమ్ ఏర్పాటు చేసే దగ్గ ర పర్మినెంట్ ఫ్లోర్ ఏర్పాటు చేయాలి సూచించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి దామోదర్, ఇంచార్జ్ మంత్రి వివేక్ లు హాజరవుతారు. సంగారెడ్డి ప్రజలకు రాజీవ్ పార్క్ అందుబాటులో లేక, సరైన సౌకర్యాలు లేక పది సంవత్సరాలు దాటి పోయింది. ప్రజలకు అన్ని సౌకర్యాలతో రాజీవ్ పార్క్ అందు బాటులోకి రావాలి. పిల్లలు ఎంజాయ్ చేసేలా ఫౌంటేన్ ఉండాలి, సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఫౌంటేన్ లు వర్క్ మోడ్ లో ఉండాలి అని పలు సూచనలు చేశారు.


# తెలంగాణలో జెడ్పీ చైర్మన్ రిజర్వేషన్లు ఫిక్స్ !!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22**

42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు., జీవో జారీ చేయనున్న రాష్ట్ర ప్రభుత్వం నేడు అన్ని జిల్లాల్లో రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ, స్థానిక సమరానికి సర్వం సిద్ధం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధం అయింది., బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది, ఈ మేరకు జీవో ద్వారా ఖరారు చేయనుంది. రాష్ట్రంలో 31 జెడ్పీ చైర్మన్లు ఉండగా బీసీలకు 13 జిల్లాలు, ఎస్సీలకు 5, ఎస్టీలకు 3, జనరల్ 10 జిల్లాలు రిజర్వ్ కానున్నాయి. వీటిలో మహిళలకు 50శాతం రిజర్వేషన్లతో 14 జిల్లాలను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయనుంది., రాష్ట్రంలో జెడ్పీటీసీ స్థానాలు 565 ఉండగా, ఎంపీటీసీ 5,763 స్థానాలు, సర్పంచ్ 12,760 స్థానాలు ఉన్నాయి. కాగా కలెక్టర్లు వీటన్నింటికీ రిజర్వేషన్లు ఖరారు చేసే పనిలో ఉన్నారు. ఖరారు చేసి సమాచారాన్ని గోప్యంగా ఉంచనున్నారు., ప్రభుత్వం అధికారిక ఆదేశాలు వచ్చిన తర్వాతే విడుదల చేస్తారు. అక్టోబర్ నెలలో ఎన్నికలు నిర్వహించనున్నారు. దీపావళి లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది...

# తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22**

గురువారం ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం, ప్రభుత్వ జీవో వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియ షురూ,మంత్రుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం, బీసీలకు 42% రిజర్వేషన్ లు కల్పిస్తూ ప్రత్యేక జీవో వెలువడిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ

# విజయవాడ ఏపీ లిక్కర్ స్కాం కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా.




**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22**

ఎంపీ మిథున్‌రెడ్డి, వెంకటేష్‌నాయుడు బెయిల్ పిటిషన్లపై విచారణ ఈ నెల 24కి వాయిదా. ఏ8 చాణక్య బెయిల్ పిటిషన్ విచారణ ఈ నెల 26కి వాయిదా.

# విజయవాడ దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నాం.




**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22**

దుర్గమ్మ దర్శనానికి భక్తులు తరలివస్తున్నారు. బంగారు వాకిలి నుంచే భక్తులకు దర్శనం. వీఐపీలకు టైమ్‌స్లాట్ దర్శనం ఏర్పాటు చేశాం. ఈ నెల 29న ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పణ. విజయవాడ ఉత్సవ్‌కు, ఇంద్రకీలాద్రిపై ఉత్సవాలకు ఎలాంటి సంబంధం లేదు : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

# ఇప్పటి నుండి ఇది తెలంగాణ భవన్ కాదు జనతా గ్యారేజ్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22**

ఎవరికి ఏ సమస్యలు ఉన్నా ఇక్కడికి రావొచ్చు.. ఇక్కడ న్యాయవాదులు ఉంటారు వాళ్ళకు మీ సలహాలు చెప్పి, సహాయం పొందొచ్చు మా హయంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లలో భూములు కోల్పోయిన రైతులను కేసీఆర్, మంత్రులు వెళ్ళి కలిసి ఒప్పించారు రోజులు రోజులు చర్చించి, వారికి ఇల్లు, పరిహారం ఇచ్చి సముదాయించి ఒప్పించాం కానీ ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు కూల్చివేతలు జరుగుతున్న దగ్గరికి వెళ్లడానికి మొహం చాటేశారు భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితులు అలైన్ మెంట్ శాస్త్రీయంగా చేయాలని, నష్టపరిహారం సమంజసంగా ఇవ్వాలని డిమాండ్ చేయాలి – కేటీఆర్

# వైసీపీలో సంచలనం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ సెప్టెంబర్ 22**

సీన్‌లోకి భారతీ రెడ్డి ఎంట్రీ వైసీపీ ముఖ్యనేతలతో భారతీ రెడ్డి మాటామంతీ పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చ పార్టీలో ఎవరెవరు ఏం చేస్తున్నారని ఆరా జగన్‌కు నమ్మకస్తుడు, రిటైర్డ్ అధికారి ఫోన్ నుంచి మంతనాలు మధ్య, దిగువ శ్రేణి నేతలకు ఓ స్థాయి నేతల ద్వారా సూచనలు భారతీ రెడ్డి ఎంట్రీపై పార్టీలో కలకలం

# పాల ఉత్పత్తుల ధర తగ్గించిన సంఘం డెయిరీ.




**డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22**

లీటర్ పాలపై రూ.2, కేజీ పన్నీరుపై రూ.15 తగ్గింపు. కేజీ నెయ్యిపై రూ.30, కేజీ వెన్నపై రూ.30 తగ్గింపు. ధరలు తగ్గించిన సంఘం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర. జీఎస్టీ సంస్కరణలపై హర్షం వ్యక్తం చేసిన ధూళిపాళ్ల నరేంద్ర.

# ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ వారిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సోమవారం సాయంత్రం దర్శించుకున్నారు. నేటి నుంచి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, ఆనం రాంనారాయణ రెడ్డి , ఆలయ ఈవో, వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్. అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు.

# ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్ల విలువైన భూములను రక్షించాం హైడ్రా కమిషనర్

**ఇప్పటి వరకు 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామన్న కమిషనర్**
**హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయన్న కమిషనర్**
**డీఆర్ఎఫ్ బృందాలను పెంచుతామన్న రంగనాథ్**




**హైడ్రాబాద్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 22 హైడ్రా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను పరిరక్షించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి విడిపించామని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని అన్నారు. ఆరు చెరువులకు పూర్తిస్థాయిలో పునరుజ్జీవం కల్పించామని వెల్లడించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆయన తెలిపారు. ఆదివారం అక్కడ ఉన్న ఆక్రమణలను తొలగించామని వెల్లడించారు. నకిలీ పట్టాలు సృష్టించి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించామని ఆయన అన్నారు. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, త్వరలోనే వాటి సంఖ్యను 72కు పెంచుతామని అన్నారు. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు ఉన్నాయని తెలిపారు. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నట్లు హైడ్రా కమిషనర్ తెలిపారు. వాటిలో పూడికతీత పనులను ముమ్మరం చేశామని అన్నారు. అధిక కాలుష్యం కారణంగా నగరాల్లోనే ఎక్కువగా వర్షాలు కురుస్తున్నాయని రంగనాథ్ తెలిపారు. భవిష్యత్తు అంతా యువతదే కాబట్టి, జెన్ జెడ్ తరం పార్కులు, చెరువుల గురించి ఆలోచించాలని సూచించారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి సీతక్క

**బైక్ ను బస్ ఢీకొట్టడం తో గాయాలపాలైన వ్యక్తిని దగ్గర ఉండి హాస్పటల్ కు పంపించిన మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 22**

సూర్యాపేట నుండి ఏటూరు నాగారం కు వెళ్తున్న బస్ చిన్నబోయిన పల్లి కి వస్తున్న బైకు ను ఢీకొట్టడం తో బైకు పైన ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా తాడ్వాయి మండలం శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధికి విచ్చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రేపటి పర్యటన ఏర్పాట్లను పరిశీలించి అనంతరం మంగపేట మండల పర్యటనకు వెళ్తున్న క్రమములో గాయాలతో ఉన్న వ్యక్తిని హాస్పటల్ కు పంపించి మానవత్వం చాటుకున్న మంత్రి

సీతక్క మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# ‘పనిగంటల పెంపు’పై మండలిలో నిరసనలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



అమరావతి బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పనిగంటల పెంపు బిల్లులపై శాసన మండలిలో నిరసనలు వెల్లువెత్తాయి. కార్మికుల చేత రోజుకు 13 గంటల వరకు పని చేయించుకోవడానికి యాజ మాన్యాలకు అవకాశం కల్పించే ఆంధ్రప్రదేశ్ దుకాణాలు, సంస్థల చట్టం-1988 సవరణ బిల్లును శాసనమండలిలో కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రవేశపెట్టారు. ఈ బిల్లును పిడిఎఫ్ వ్యతిరేకించింది. బిల్లుపై నిరసన తెలిపిన వైసిపి కీలకమైన ఓటింగ్ సమయంలో అడ్డుకునే అవకాశం ఉన్నప్పటికీ వాకౌట్ చేసింది. దీంతో పిడిఎఫ్ వ్యతిరేకించినప్పటికీ మండలిలో పనిగంటలపెంపు బిల్లుకు ఆమోద ముద్ర పడింది. అంతకుముందు మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులు, శ్రామికులకు వ్యతిరేకమైన ఈ బిల్లును పున:పరిశీలించాలని కోరారు. అనాధిగా వస్తున్న 8 గంటల పనిని పెంచే ముందు కార్మికసంఘాలతో చర్చించారా? అని ఆయన ప్రశ్నించారు. ఈ బిల్లును వాయిదా వేసి ఇందులోని అంశాలపై చర్చించాలని తెలిపారు. వైసిపి సభ్యులు మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ వారానికి 48 గంటలపై స్పష్టత లేదని చెప్పారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు పెట్టుబడీదారి, కార్పొరేట్లకు అనుకూలమని చెప్పారు. కార్మికులు, శ్రమ జీవులకు వ్యతిరేకమైన బిల్లుగా దీనిని ఆయన పేర్కొన్నారు. అనేక పోరాటాల ద్వారా కార్మికులు 8 గంటల పనివిధానాన్ని సాధించుకున్నారని, దీనికోసం చికాగో నగరంలో అనేక మంది కార్మికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు. ఆ స్ఫూర్తితోనే మేడే జరుపుకుంటున్నామని తెలిపారు. ఇప్పుడు 10 గంటల విధానాన్ని తీసుకురావడం, అవసరమయితే 13 గంటలు పని చేయించడానికి అవకాశం కల్పించడం కార్మికుల శ్రమను దోపిడీ చేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలను రాత్రి షిఫ్టుల్లో పనిచేయించడం సరికాదన్నారు. పగటి సమయంలోనే మహిళలకు రక్షణ లేదన్నారు. భీమవరం రొయ్యల ఫ్యాక్టరీలో పనిచేస్తున్న మహిళలకు కనీస విరామం కూడా ఇవ్వకుండా యాజమాన్యాలు వెట్టిచాకిరీ చేయిస్తున్నాయని చెప్పారు. చివరకు మహిళలు డైపర్లతో పనిచేయిస్తున్నారని తెలిపారు. 8గంటల పనివిధానం ఉంటేనే ఇలా ఉందని, ఇప్పుడు 10 నుంచి 13 గంటలకు చేస్తే మరింత శ్రమ దోపిడి మరింత ఎక్కువ అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లును పున:సమీక్ష చేయాలని, 8 గంటలకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగానే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు తెలిపారు. వారానికి 48 గంటలు పనిచేయాల్సి ఉందని, నాలుగు రోజుల పాటు 10 గంటలు పనిచేసి ఐదో రోజు 8గంటలు పనిచేస్తే సరిపోతుందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మోషేనురాజు జోక్యం చేసుకుని మిగిలిన రెండు రోజులు సెలవు ఇస్తారా? యాజమాన్యం ఒప్పుకుంటుందా? ఈ అంశాన్ని చట్టంలో ఉందా? అని ప్రశ్నించారు.కాగా ఈ అంశాన్ని దాటవేసిన మంత్రి మహిళలకు సమానత్వం ఇవ్వడానికే ఈ బిల్లును తీసుకొస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మహిళా కార్మికులు కేవలం 24శాతమే ఉన్నారని, ఈ బిల్లు వల్ల వారి సంఖ్య పెరుగుతుందన్నారు. బొత్స మాట్లాడుతూ పనిలో మహిళలు కూడా 50శాతం ఉండాలనే నిబంధన బిల్లులో పొందుపరచాలని చెప్పారు.